# బందీ

- బి.ఎస్.రాములు



ఇది నేను ఆర్డీవో కాకముందటి మాట. సమయం వచ్చింది కాబట్టి చెప్తున్నాను. ప్రతి మనిషీ జీవితంలోనూ ప్రేమించే సమయం ఒకటి వస్తుందనుకుంటాను. నాకూ అలాగే జరిగింది.

నేను ఎమ్మెస్సీ, బి.ఇడి చేశాక అప్పర్ ప్రైమరీ స్కూల్లో టీచర్‌గా ఉద్యోగం వచ్చింది. సొంత జిల్లాలో మొదటి ఉద్యోగం అది. ఇప్పటికి గ్రూప్ వన్ మెయిన్ పరీక్షలు పూర్తి చేశాను. ఆర్డీవో ఉద్యోగం రావాలంటే ఎన్ని మెలికలో, వచ్చేదాకా నాకా విశ్వాసం లేకపోయింది. పల్లెటూళ్లో ఉద్యోగం భలే పసందు అన్పించి మనస్సు ఉరకలు వేసింది.

పల్లెటూళ్లో బడిపంతులు ఉద్యోగం నాకు ఎంతో థ్రిల్లింగ్‌గా వుంది. అదీ మా ఊరికి 50 కిలోమీటర్ల లోపే వుండడం కూడా ఒక కారణమేమో. నేనూ ఒక ప్రయోజకుడినయ్యానని నాకొచ్చిన ఉద్యోగం నన్ను సర్టిఫై చేసినట్టుగా సంతోషం. అంతకు ముందు పనులు చేయలేదని కాదు. కానీ మధ్యతరగతి తాలూకు వృత్తిని చేపట్టడం అదే తొలిసారి. నాలో ఆనందం పొంగులు వారడానికి అది కూడా ఒక ప్రధాన కారణమే.

అంతకుముందు చిన్నప్పుడు మా అవ్వతో వెళ్లినటేండ్ల ఇండ్లల్లో పశువుల పేడ తీసేవాణ్ణి. మా వూరి రెడ్డి నన్ను పాలేరుగా జీతానికి వుంచుకోవాలనే

'చూసాడు. మా అవ్వ (అమ్మ) మనస్సు గట్టిది. మా నాయన (నాన్న) హృదయం గొప్పది. చేసేది ఇటుకబట్టీల కూలిపనైనా చదువుతో ఒనగూడే ప్రయోజనాల గురించి గొప్ప అవగాహన గలవాడు. నన్ను కనీసం బడిపంతులునైనా చేయాలని మా నాయిన తపన.

చిన్నప్పుడు ఆటకాయితనం. నాకు చదువంటే గిట్టేది కాదు. అవ్వ, నాయనలతో పనికి పోవాలంటేనే సంతోషం. ఎందుకో నాకు చిన్నప్పటినుంచీ పనిలోనే ఆనందం. ఏదో ఒక పని చేయాలనిపించేది. ఊరికే కూర్చోబెట్టి ఇది రాయి అది రాయి అనే చదువంటే ఎంతో విసుగ్గా వుండేది. స్కూల్లో ఆడించే ఆటలు ఎంతో పసందుగా వుండేవి. అన్నిట్లో ఏదో ఒక ప్రైజు సంపాదించేవాణ్ణి. నాకు ప్రయిజు వచ్చిన స్టీలు గ్లాసు తొర్రిపోయినా ఇప్పటికీ అందటే నాకెంతో ప్రేమ.

హాస్టల్లో చేరడానికి ఎన్ని తిప్పలు పడ్డానో, హాస్టల్లో చేరాక చిల్లర పైసలు లేక అపుడపుడు రైసు మిల్లుకు రాత్రిళ్లు పనికి పోయేవాణ్ణి. ఆ పైసల్తో నోటుబుక్కునో, సిన్మా టికట్లో కొనుక్కునేవాణ్ణి.

కాలేజి చదువుతున్నప్పుడు సకాలంలో స్కాలరషిప్పులందేవికావు. నాయిన పైసలు పంపలేకపోయేవాడు. డెయిలీ పేపరు వేసి, పాల ప్యాకెట్లు వేసి, సెంట్రింగ్ పనికి పోయిన, గోడపని నేర్చుకుని ఇట్లా ఎన్ని పనులు చేశానో. ఓ సిన్మాటాకీసు కాడ గల పాన్‌షాపు కోసం తమలపాకులు తొడిమ తోకలు, ధాలియాలు కత్తిరించడానికి కొద్దికాలం పార్ట్‌టైం జాబ్ వంటిది చేశాను. తర్వాత్తర్వాత పిల్లలకు ట్యూషన్లు చెప్పడం ప్రారంభించాను.

నిజం చెప్పాలంటే నేను నిజంగా ప్రేమంటే ఏమిటో తెలుసుకున్నది ట్యూషన్లు చెప్తున్నప్పుడే. ప్రేమను గెలుచుకోవడం మొదలైంది కూడా అపుడేననుకుంటాను. లిల్లీ నన్ను ఇప్పటికీ ఎంతగా ప్రేమిస్తుందో చెప్పలేను. అప్పుడు నేను ఏడో తరగతి ట్యూషన్ చెప్తున్నాననుకుంటాను. ఇపుడది పి.జి. చేస్తోంది. అది ఇపుడు బాబాయి అంటూ వరస కూడా కలిపేసింది.

లిల్లీ నన్ను అమాయకంగా ప్రేమించేది. దాని అల్లరి ఇంతా అంతా కాదు. నాకు పెద్దవాళ్ల ఇళ్లల్లో సంకోచం మరీ ఎక్కువ. బాగా చెప్పి మంచి వాణ్ణనిపించుకోవాలని తపన. లిల్లీ మెల్లమెల్లగా మారుతుంటే వాళ్లమ్మ కళ్లల్లో ఎంత వెలుగో.

లిల్లీ వాళ్లమ్మే మొదటిసారిగా బయటి ప్రపంచానికి సంబంధించిన ప్రేమంటే ఏమిటో తెలిసింది. జానకి ఆమె పేరయినా, లిల్లీ వాళ్లమ్మ అనే నాకు పిలవాలనిపిస్తుంది.

జానకి క్రమక్రమంగా నన్నూ వాళ్ల కుటుంబ సభ్యునిలా ఆదరించడం మొదలైంది. కుటుంబంలో వుండే మధ్య తరగతి మర్యాదలు నేను వారింటి నుంచే నేర్చుకున్నాను. అవి నాకెంతగానో ఉపయోగపడ్డాయి.


జానకి చూపే ప్రేమ చూస్తుంటే ఎంతగానో ప్రేమించబుద్ధయ్యేది. ఆమె నాకన్నా ఎంతో పెద్ద. మంచి ఉద్యోగస్తుడి ఇల్లాలు. నిర్మలమైన మనస్సు, ఇద్దరు పిల్లలు

అయినప్పటికీ నేను చానకిని ప్రేమించడానికి ఇవేవీ అడ్డంకి కాలేదు. నా ప్రేమ నా హృదయంలోనే వున్నంతకాలం ఏ ప్రమాదమూ లేదని నాకు తెలుసు. నా ప్రేమలో సెక్స్ కోణం వుందా అని ఆలోచిస్తే ఒకసారి వుందనిపించేది. ఒకోసారి లేదనిపించేది. ఆలాంటి తర్కం ప్రవేశించినపుడు మనసు గజిబిజి అయ్యేది. ఏదో తప్పు చేస్తున్నానా అని మనస్సు పీకేది. అందువల్ల ప్రేమించే హృదయాన్నే పెంచుకున్నాను. గానీ తర్కాన్ని దూరం తరిమాను.

లిల్లీ వాళ్లమ్మ నాకు ఆరాధ్యదేవత. భక్త మీరాబాయి కృష్ణుణ్ని కొలిచింది. అందులో వున్నది ఆరాధనేనా–సెక్సు భావన అంతర్లీనంగా వుందా అని ప్రశ్నిస్తే జవాబు ఎవరి సంస్కారాన్ని బట్టి వారికందుతుంది. మీరాబాయి కృష్ణుణ్ని కొలిచినట్టు నేను లిల్లీ వాళ్లమ్మను కొలిచాను. అదొక మధురభావన.

కొన్ని ప్రేమలు మధురంగా వుంటాయి. వ్యక్తం చేయనవసరం లేని


## ఆయుర్వేద గోల్డ్‌మెడలిస్ట్ చికిత్స



నరముల బలహీనత, దాంపత్యసౌఖ్యం పొందలేక చింతించవద్దు. మా పరిశోధిత వాజీకరణ మరియు స్వర్ణ ఔషధముల సమ్మేళనవు అద్వితీయ శక్తితో మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోండి.

**డా॥ ఎస్. సుదర్శన్ మూర్తి**

Vaidya Vidwan., M.D. (AM)., FRHS

Fax : 091-884-64984
091-884-62282

Off : (0884) 66571
Res : (0884) 62339

కాకినాడలో కొత్తపేట మార్కెట్టు సెంటర్ వద్ద
(అనగా కాకినాడ టూ టౌన్ పోలీస్‌స్టేషన్ వెనుక సెంటర్)

Consultation Preferable by appointment

మూలవ్యాధులకు ఆపరేషన్ లేకుండ చికిత్స మా ప్రత్యేకత

పోస్టు ద్వారా చికిత్స గలదు

పోస్టు బాక్స్ నెం. 118. కాకినాడ – 533001

Coastal Ads, Kkd ✆ 65955

## రూపా కేశవర్ధిని

అకాలంలో జుట్టురాలుట, నెరియుట, చుండ్రు, పేలు, పేనుకొరుకుడు, బట్టతల, కళ్ళమంటలను అరికట్టి నల్లని బారైన జుట్టును పెంచగల అపురూప వనమూలికల తలనూనె రూపాకేశవర్ధిని.




36 అపూర్వ వనమూలికలతోపాటు బట్ట తలమీద జుట్టు మొలిపించగలవని ఆయుర్వేదంలో చెప్పిన అరుదైన మూలికల సమ్మేళనంతో పురాతన సాంప్రదాయ పద్ధతులతో రూపొందించబడిన అద్భుత వనమూలికల తలనూనె రూపాకేశవర్ధిని.

రూపా కేశవర్ధినికి నకిలీలు మరియు ఈ తరహా నూనెలు ఎన్ని వచ్చినా– ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా గత ఎనిమిది సంవత్సరాలుగా వినియోగదారులకు విశిష్ట సేవలందిస్తూ వారి అమూల్య ఆదరాభిమానాలను అందుకుంటున్న అమోఘ వనమూలికల తలనూనె.

**రూపా కేశవర్ధిని**

N.B.: నల్లగా నిగనిగలాడే ఆరోగ్యవంతమైన జుట్టు కోసం పావుకిలో స్వచ్ఛమైన కొబ్బరి నూనెలో 50 ఎం.ఎల్. రూపాకేశవర్ధిని కలుపుకుని ఎవరైనా వాడవచ్చు.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: రూపా ఎంటర్‌ప్రైజెస్
మున్సిపల్ ఆఫీసు వద్ద, సూర్యారావుపేట, టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, కాకినాడ-1. ఫోన్: 371382, 371055



పాయని వేడ్కతో కుసుమ

బాణములన్ గురిపించె సూర్య నా

రాయణరాజుపై జయపు

రమ్మున మన్మధ ధూర్తు డక్కటా!

ఏయమ పున్నెమో? అఘమో?

యింత యునుం జలియింపలేదు బి

ర్యాయలె గాని కామినుల కౌగిలు లక్కరలేదు - వానికిన్

ప్రేమ మరీ మధురంగా వుంటుంది. లిల్లీ వాళ్లమ్మ పట్ల నాకున్న ప్రేమ వ్యక్తం చేయనవసరం లేని ప్రేమే. ప్రేమను వ్యక్తం చేయడం వల్ల ప్రేమ అనే శక్తి కొంత ఖర్చయిపోతుందనుకున్నాను.

జానకి నాలో ప్రేమ ఉదయించడానికి ప్రేరణ ఇచ్చిన మాతృమూర్తి. ఇప్పుడు లిల్లీ వరుస కలవడంతో జానకి నాకు వదినయిపోయింది. జానకి నిజంగా నాకు వదినే. శరత్ పాత్రల్లోని వదినలా, తల్లిలా ఎన్ని నేర్చుకోవడానికి ప్రేరణ అయ్యిందో, జానకి నన్నొక సొంత తమ్ముడిలా ఆదరించేది.

అప్పుడు సంకోచించాను గానీ నా కిపుడా సంకోచం లేదు. మొన్నా మధ్య లిల్లీతో అనేశాను కూడా. నేను మొదట నిజంగా ప్రేమించింది మీ అమ్మనే అని. లిల్లీ గలగలా నవ్వేసింది. ఆ రోజు జానకీ, వాళ్లాయనా కూడా ఇంట్లోనే భోజనాలకాడ ఇదే మాట గుర్తుచేసుకుంటూ పదేపదే నవ్వులు.

నా భావాన్ని అర్థం చేసుకోలేకపోతే జానకిని నేను ప్రేమించామ అనేమాట ఎన్ని అనర్థాలు సృష్టించేదో! అందుకే నేనెపుడూ నేను నేనుగా ఎదిగేదాకా నా ప్రేమను వ్యక్తం చేయలేదు.

కాలేజీ రోజుల్లో క్లాసుమేటు అమ్మాయిల్ని నేను ప్రేమించేదని కాదు. అందంగా, హొయలు పోయే అమ్మాయిలందర్నీ ప్రేమిస్తున్నాననుకునే వాణ్ణి. ఎవరో ఎప్పుడో ఒకప్పుడు కలలో కొచ్చేవాళ్లు. అయినప్పటికీ దాన్ని ప్రేమగా నేను ఆనాడూ సీరియస్‌గా ఫీల్ కాలేదు. ఈనాడు ఫీల్ కావడం లేదు. అదొక ఆట. అదొక టైం పాస్. సోషల్ రిలేషన్స్ లాగే అనిపించేది. ఎన్ని ప్రేమ కబుర్లు చెప్పుకున్నా అందులో ప్రేమ వుందని అనుకోను. ఆ వయసు అలాంటిది. అవన్నీ పైపై ప్రేమలు. అలా నేను ఫీల్ కావడానికి వాళ్లు నాకు అందని ద్రాక్ష అనే భావం లోలోపలే ఎక్కడో వుండడం కారణం కావచ్చు.

లిల్లీ వాళ్ళమ్మను ప్రేమించినవంటి ప్రేమలో పడింది నేను బడిపంతులు ఉద్యోగంలో చేరాకే. జానకిని ప్రేమించడం వాలోని ప్రేమను, హృదయాన్ని నన్ను నేను తెలుసుకోవడానికి, ఎదగడానికి సంబంధించింది. కాని బడిలో పరిచయమైన రేణుకను మాత్రం నిజంగానే ప్రేమించాను. నన్ను నేను తెలుసుకోవడానికి కాకుండా, నన్ను నేను గెలుచుకోవడానికి రేణుకను ప్రేమించాను.

రేణుతో నాప్రేమ సాదాగానే మొదలైంది. నేనా ఊరికి కొత్త. నాకన్నా కొద్ది నెలల ముందే రేణు ఆ స్కూల్లో టీచరుగా చేరింది. రేణు అవూరి ఆడపడుచే. రెడ్డమమ్మాయి. బియస్సీ బి.ఇడి చేసింది. పాఠశాల విద్యాకమిటీ ఆమెను నెలకో అయిదు వందల గౌరవ వేతనం మీద అపాయింటు చేసింది. అప్పర్ ప్రయిమరీ స్కూల్‌ను హైస్కూల్ చేయాలని వారి ఆశ. అందుకే అనుమతి రాకున్నా ఎనిమిదో తరగతి ప్రారంభించారు. విరాళాలతో ఇద్దరు టీచర్లకు గౌరవ వేతనం ఇస్తూ క్లాసులు నడువుతున్నారు.

రేణు అందంగానే వుంటుంది. రెడ్లమ్మాయి కావడం వల్లో ఏమో లేక సొంత ఊరు కావడం వల్లో గానీ ఆమె నడకలో, మాటల్లో, సంస్కారంలో ఎంతో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది. ఇప్పటి మాటల్లో చెప్పాలంటే ఉద్యోగ భద్రత తాలూకు ఆత్మవిశ్వాసాన్ని ఆమె కనపరుస్తూ వుండేది. అదే ఆమె అందంగా లవబుల్‌గా కనపడ్డానికి కారణమేమో, ఎక్కువ కులం అమ్మాయిని గెలుచుకోవాలనే తపన అంతరాంతరాల్లో వుండేదెమో, దాని కారణంగానే ప్రేమలో పడ్డానో అంత స్పష్టంగా చెప్పలేను.

ఏమైతేనేమి నేను మొదటిసారిగా జీవితంలో ప్రేమించింది రేణునే. ఆమె స్కూల్లో చదువు ఎంతో శ్రద్ధగా చెప్పేది. వాళ్లంతా తన తమ్ముళ్లన్నంత చనువుగా ఆప్యాయంగా మెలిగేది, పిల్లల్ని ప్రేమించే హృదయం ప్రేమాస్పదంగా వుంటుందేమో. అదే ఆమెలో సౌకుమార్యంగా కన్పడిందేమో.

రేణును స్కూల్లో నిండారా రెండు కన్నుల్తో చూసేవాణ్ణి. హృదయం తెరిచి హాయిగా నవ్వేవాణ్ణి. రేణు కూడా అచ్చం అలాగే చూసేది. అలాగే నవ్వేది. వాళ్ల చేన్లు చెలకలు చూసే నెపం మీద పచ్చని చెట్ల నీడల్లో, గట్ల మీదా సోయగాలు పోయేవాళ్లం.

నాకు ఆ వూళ్లో ఇల్లు దొరకడం కష్టం అయింది. కొన్నాళ్లు పొరుగూరి టీచరు ఇంట్లో కాపురం పెట్టాను. ఊళ్లో నాకు అద్దెకు ఇవ్వడం అనేది పెద్ద సమస్య అయిపోయింది. అందరూ సంస్కారవంతంగానే కనపడతారు. ఒక్క గది కిరాయికిమ్మన్నా లేదంటారు. నా కులం కారణంగానే నాకు ఇల్లు కిరాయికివ్వడం లేదని స్పష్టంగా తెల్సిపోతూనే వుంది.

నాకు పెట్టుదల పెరిగింది. మా కులం వాళ్ల ఇల్లు కొన్ని ఆ వూళ్లోనూ లేకపోలేదు. నేను ఆ ఇళ్లల్లో మాత్రమే ఎందుకుంటాలి! బళ్లో చదువుకుంటున్నది వాళ్ల పిల్లలు మాత్రమే కాదు గదా!

వారి పిల్లలకు నేను చదువు నేర్పాలి. బాగా చెప్తానని ప్రశంసించారు. వారికి నేనంటే ఎంతో గౌరవం. కాదనను. ఆ గౌరవం దేనికి పనికొచ్చింది. నాకొక ఇల్లు కిరాయికివ్వలేకపోయాక!

నేను ఊళ్లో వుండను-వేరే ఊరికి బదిలీ చేయమని మా బి.డి.ఓ. గారికి దరఖాస్తు చేసికొన్నాను. ఆయన జీపులో వచ్చి సర్పంచ్, తదితరులతో మాట్లాడి చివరకు కళ్లు తెలవేసి నాకో ఉచిత సలహా పారేశాడు. మీకులం వాళ్ల ఇళ్లున్నాయిగా, అక్కడే వుండొచ్చు గదా అని. నిజం చెప్పొద్దూ నా కోపం నసాళానికంటింది.

ఇక్కడ అసలు సమస్య ఇల్లు కానే కాదు. మనిషిగా గౌరవించడం. నన్ను తమతో సమానంగా గౌరవించేవారైతే వారెందుకు కిరాయికివ్వకపోరు? నన్ను గౌరవించని వారికి నా విద్యను నేనెందుకు 'దానం' చేయాలి అనేది నా అహం లేదా ఆత్మవిశ్వాసానికి సంబంధించిన సమస్య. ఆ వూరు నక్సలైట్ల సానుభూతి పరులకు పెట్టింది పేరు. వాళ్ల సంస్కృతే ఆవిధంగా వుంది. ఇంకా వేరే సంగతి ఏం చెప్పను?

"నాకు ఇల్లయినా ఇప్పించండి, బదిలీ అయినా చేయించండి" అని నా డిమాండు స్కూలు విద్యాకమిటీ మెంబర్లు ఒక్కడూ ముందుకు రాలేదు.

ఈ తమ ఇంట్లో వుండమని కోరుతుందని ఆశించాను. ఆమెలో ఏం ఆలోచనలున్నాయో నాకు తెలియదు. ఏమైనా లోకాన్నికాదని పెళ్లి కాని పిల్ల అంత ధైర్యం చేయాలని కోరుకోవడం ఇప్పుడు చూస్తే అత్యాశే అనిపిస్తోంది. కాని ఆ రోజుల్లో ఉత్సాహం కదా! అదీగాక, గొప్ప ఆదర్శాల్లో తేలిపోతున్నవాడిని. ఆమె నన్ను వారింటికి ఆహ్వానిస్తుందనే అనుకున్నాను.

నిజానికి నాకు ఏం తక్కువ. ఉన్నత విద్యావంతుడిని. నామటుకు నేను అందంగానే వుంటాను. మాట తీరుకూడా ఎంతో హుందాగా మార్చుకున్నాను. లిల్లీ వాళ్ళమ్మ చలవల్ల నేను ఎంతో మారిపోయాను. నాకు నేనుగా నా కులం పేరు చెప్పకపోతే నన్నెవరూ తక్కువ అంచనా వేయరని నాకు తెలుసు. అయినా అవసరం వచ్చినప్పుడు నాకులం పేరు చెప్పడానికి నేనెందుకు సిగ్గుపడాలి. వారికి వాళ్ళ కులం ఎంత గర్వకారణమో, నాకూ నాకులం అంతే గర్వకారణం.

నేను ఇల్లు కిరాయికి అడిగినపుడు వేరే కులం పేరు చెప్పి వుండాల్సింది అని రేణు అనుకుని వుంటుంది. అడిగినపుడు కులం పేరు దాచేసుకోవడం పరిష్కారమా? పలాయనవాదమా? పైగా అది నాజాతి ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య.

నాకు ఇల్లు కిరాయికి ఇప్పించలేక బి.డి.ఓ. నేను కోరుకున్న చోటికి బదిలీ చేశాడు. ఆ విధంగా నాలోని ప్రేమ మొగ్గగా నాలోనే వుండిపోయింది.

బదిలీ అయి వెళ్లేటపుడు గానీ తెలియలేదు. నేను రేణును ఎంతగా ప్రేమిస్తున్నదీ. రేణును వదిలిపోవాలంటే ఏదో బాధ. అప్పటికే కొన్ని ఊహలు చేశాను. నేనొక లెక్చరరుగా, ఆమె టీచరుగా ఇద్దరం భార్యాభర్తలుగా హాయిగా గడపొచ్చునని.

రేణు స్థితీ నాలాగే వుందని అర్థం కావడనికి ఎంతోసేపు పట్టలేదు. రేణు కూడా నన్ను ప్రేమించింది. గాఢంగా ప్రేమించింది.

ఆ వూరి నుంచి బదిలీ అయినా ఏదో వంకతో రెండు మూడుసార్లు ఆ స్కూలుకు వెళ్లాను. రేణును కలిసాను. ఆమె తల్లిదండ్రుల చేతుల మీదుగా మా పెళ్లి జరగాలని నాకోరిక.

నాలాంటి విద్యావంతుడు కాబోయే లెక్చరర్ ఆర్డీవోనో రేణుకు వాళ్లు వెతకాలంటే కనీసం అయిదు లక్షలైనా ఖర్చవుతాయి. నాకు కట్నం అవసరం లేదు. వారి సంప్రదాయానుసారం కుటుంబంలో భాగంగా మా పెళ్ళి చేస్తే చాలు. ఇదేమైనా పెద్ద కోరికా? అన్నారు మా అక్కాచెల్లెళ్లు, బంధుమిత్రులు.

మా బంధువుల మాటల్లో వాల్ల ఆర్తి వుంది. ఈ కాలంలో స్టేజీ మ్యారేజీ ఏమంత గొప్పకాదు. మాల మాదిగలతో రెడ్లు వియ్యం అందుకోవడం జిల్లాలోనే ఒక సంచలనం అవుతుంది. ఎస్సీలు రెడ్ల యిండ్లలో పెండ్లి పిల్లవాడి తరపు బంధువుల గౌరవాలు పొంది భోజనాలు చేయడం....రెడ్లు మారు పెళ్లి భోజనానికి ఎస్సీల యింటికి తరలివెళ్ళడం.....రెడ్ల యింట్లో మా అక్కాచెల్లెళ్లు, బావలు పెండ్లి పిల్లవాడి ఆడపడుచులుగా బావలుగా మర్యాదలు పొందడం జరగాలని వాళ్ళ ఆరాటం. మా అమ్మానాన్నలను సకల గౌరవాల్తో వియ్యంకులుగా ఆ రెడ్ల బంధువులంతా మర్యాదతో చూసుకోవాలని వాళ్ళ ఆర్తి. అందుకని వాళ్ళ సంబంధం వద్దని ఏడ్చేశారు. చేసుకుంటే నీ ఒక్కడి సుఖమే చూసుకుంటావా అన్నవాళ్ళ మాట గుండెల్లో సూటిగా దిగబడింది.

రేణుక, రేణుక ఫ్రెండ్సూ, నా ఫ్రెండ్సూ అది సాధ్యం కాదన్నారు. కొండ గట్టుకో, వేములవాడకో లేదా తిరుపతికో వెళ్ళి దేవుడి సమక్షంలో పెళ్లి అయిందనుపించుకుంటే ఆ తరువాత తల్లిదండ్రులు వారే అంగీకరిస్తారు అన్నది వారి సారాంశం.

చదువుతే వున్న మతి పోతుందన్నట్టుంది వారికి, సమస్య పరిష్కారం



కథా నిలయం
శ్రీకాకుళం

పైసేతల్ పవలించు భామినుల
భాస్వ న్మంజు మంజీర కే
ళీ సాంగత్యము మాని దూము
శకటాలీ మాలికా డోలికా
వాసం బీ గతి స్వీకరించి తిరుగం
బాల్యేయు నీ దుష్కర
వ్యాసంగంబు లిటేల వచ్చె
బెజవాడా! మాకు నీ యాత్రలో?

వాళ్ల తల్లిదండ్రుల చేతుల్లో వుండగా ఏదో కాని పనిచేసినట్టు పెళ్లి చేసుకోవడానికి నాకేం ఖర్మ? నాకన్నా ఎక్కువ చదివి ఉద్యోగం చేస్తున్న ఆమ్మాయిల్ని ఇద్దామని నాకూ క్యూ కట్టారు. వాళ్లందర్నీ కాదని ఈ దిక్కుమాలిన రీతిలో పెళ్ళి చేసుకోవాలా—ఛీ—వారి సలహాలు వింటే అసహ్యమేసింది.

చివరకు ఎమ్మెల్యే, ఆర్డీవోలు ముఖ్య అతిథులుగా స్టేజి మారేజి లేదా రిజిస్టరు మ్యారేజి ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడికి అదేదో ఘనకార్య మైనట్టు. అసలు మనుషుల్ని మార్చలేక, ఈ పలాయనవాదాలెందుకో నాకసలు గిట్టవు. సమాజం మారినా కుటుంబం మారడానికి సిద్ధం కావడం లేదేమి? మారుతున్న ఈ సమాజాన్ని మారకుండా కుటుంబం అనేది తన బందీగా మార్చేస్తోందా?

నేను రేణును ప్రేమించడం నా అర్హతకు మించిందా? రేణు నాకన్నా మంచి వరుణ్ణి పొందడం సాధ్యమేనా? అని ప్రశ్నిస్తే వారి బంధుమిత్రులు మౌనం దాల్చారు. వారికి తెలుసు రేణు జీవితం గొప్పగా వుండబోతుందని అయినా రేణు ఇంట్లోనే సాంప్రదాయకంగా పెళ్లి చేయడానికి ఎందుకు అంగీకరించరు? ఏమిటి వారి గొప్ప? ఎందులో?

నన్ను సముదాయించడానికి చేసే వాదనలు నన్ను శూలాల్లా గుచ్చాయి. స్పష్టంగా కనబడే కులాన్ని పక్కన బెట్టి ఎన్ని సిద్ధాంతాలు దంచుతారో వీళ్లు. చూస్తుంటే రోత పుట్టింది. కులాల మధ్య సమన్వయం సాధించాలంటే కనీసం నాలాంటి ప్రేమ పెళ్ళిళ్లయినా తల్లిదండ్రుల చేతుల మీదుగా జరగా కదా!



**నవ్వు మల్లెపూవు నవనీతము మనస్సు**
**కప్పురంపు పలుకు కాంతు లొలుకు**
**మూడు లోకములను ములుకుట్ల కమలకు**
**సాటి యెవ్వ రాట పాటలందు?**

రేణు నాతో లేచిరావడానికి సిద్ధపడింది. నేను వొద్దన్నాను. వారి కులానికంతటికీ నేను శత్రువుని ఎందుకు అవ్వాలి? వాళ్లు నన్ను అల్లుడుగా స్వీకరించనపుడు జరిగే పర్యవసానాలు మా కాపురాన్ని విచ్ఛిన్నం చేయవని గ్యారంటీ ఏమిటి? రంగనాయకమ్మ "బలిపీఠం" నవలతో ఏనాడో హెచ్చరించింది కూడా.

రేణు కోసం నేను రెండేళ్లు ఆగాను. ఈలోపు ఆర్డీవోగా ఎన్నికయ్యాను. రేణు తరపు బంధువులంతా ఎంతో సంతోషించారు. ఆర్డీవోను అయ్యాను కనుక ఇకనైనా తల్లిదండ్రుల చేతుల మీదుగా పెళ్లి చేస్తారని ఆశించాను. అదీ అడియాసే అయ్యింది.

మా నాయన, అవ్వ, అక్క కలిసి రేణుక ఇంటికి పెళ్లి చూపులకి వెళ్ళారు. రేణును తమలో కల్పుకోవడానికి అంగీకరించారు. నాకు చాలా సంతోషం వేసింది.

రేణు, వాళ్ల అమ్మా, నాన్న నేను ఉద్యోగం చేస్తున్న చోటికి మరో నలుగురితో కలిసి రాయబారానికి వచ్చారు. స్టేజి మ్యారేజి చేసుకోమని, పెళ్లయ్యాక అన్నీ సజావుగా జరిగేటట్టు చూసుకుంటామనీ.

రేణు తల్లిదండ్రులు ఈకాస్త దిగివచ్చినందుకు లోలోపల సంతోషం వేసింది. వాళ్లు నన్ను నిజంగా అంగీకరిస్తే వాళ్లింట్లోనే పెళ్లి చేసి పంపించవచ్చుగదా!

అదేమాద మర్యాద పద్ధతిలో అడిగాను. వారినుంచి అవే పేలవమైన జవాబులు.

రేణుకను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్న మాట నిజం. అయితే నాటి టీనేజి ప్రేమ కాదు. ప్రపంచాన్ని చూస్తున్నాను. నాకు విద్య మీద గల ఆసక్తి కారణంగా తొమ్మిదో తరగతిలో నా పెళ్లి చేసిన తల్లిదండ్రులు కోడలు పెద్దమనిషైందని తొందర పెడుతుంటే విడాకులకు అంగీకరించారు. ఆమె ఇప్పుడు రెండో సంబంధంతో సుఖంగా బతుకుతోంది. ఏ వయస్సుకు ఆ ముచ్చట తీరడంలోనే ఆనందం వుంటుందనుకుంటాను.

ఆర్డీవోకివ్వడానికి అమ్మాయిలు కరువా? యూనివర్శిటీ లెక్చరరుగా పని చేస్తున్న మల్లిక నాకు బాగా నచ్చిన సంబంధం. మా అవ్వ నాయనలకు దూరపు బంధువుల పిల్ల కావడంతో వాళ్లు మరీ సంతోషించారు.

మా పెళ్ళికి రేణుకను కూడా ఆహ్వానించాను. రేణు వస్తుందని తెలుసు. వచ్చింది, ఏమీ జరగనట్టుగానే అందరితో హాయిగా గడిపి వెళ్ళింది. వెళ్లేముందు ఆ కళ్లల్లోని జీవం ఇక్కడే వదిలేసుకుని వెళ్లినట్టుంది. నా హృదయంలో కలుక్కుమంది. నేనేమైనా పొరపాటు చేశానా అని మొదటిసారిగా విలవిలలాడాను.

రేణు ఇప్పుడు జె.పి. స్కూలు అసిస్టెంటుగా జాబ్ చేస్తోంది. రెండు మూడు సంబంధాలు వస్తే తిరగ్గొట్టిందని విన్నాను. నా మనసులో ఏదో బాధ తొలిచివేయడం ప్రారంభించింది.

మల్లికకు నా ప్రేమ వృత్తాంతం చెప్పాను. బాగా అనునయించింది. మల్లిక నాకు ప్రేమను పంచిన ప్రేమ స్వరూపిణి. నాకోసమే దాచినట్టుగా ఇన్నాళ్ల ప్రేమభాండాన్ని నాకందించింది. మాకు ఇద్దరు పిల్లలు.

రేణు అప్పుడప్పుడూ వచ్చిపోతూ వుంది. మల్లిక రేణుపై అనుమానపడ్డట్టు ఏమీ లేదు. ఇద్దరూ హాయిగా అక్కా చెల్లెళ్లుగా కలిసిపోయారు. రేణు లోకాన్ని పట్టించుకోవడం తగ్గించింది. నేను ఆమెను వుంచుకున్నాను అనే వుకార్లు నాచెవికి కూడా సోకాయి. ఉంచుకోవడమేం ఖర్మ? ఏకంగా ధర్మపత్ని అయ్యేది కదా అని అరవాలనిపించేది, కానీ, ఎవరితో అరవను!

మల్లిక నోటినుండి ఈ ప్రతిపాదన వస్తుందని నేను ఊహించలేదు.

రేణుకను రెండో భార్యగా స్వీకరించాలని వేడుకోలు.

స్త్రీలలో మల్లిక లాంటి వారు కూడా వుంటారా! ఊహించలేకపోయాను.

కానీ ఈ ప్రతిపాదన ఎందుకో నాకు నచ్చలేదు. రేణును నేనిప్పటికీ ప్రేమిస్తున్నాను. రేణు హృదయం నిండా నేనే వున్నానని కూడా నాకు తెలుసు. "మేమిద్దరం అంగీకరించాక నీకేమిటి అభ్యంతరం" అని మల్లిక వేసిన ప్రశ్న నాకెక్కడో తగిలింది. నేనేమైనా వస్తువునా కలిసి పంచుకోడానికి?

బ్రోకరు పనిచేసి మందికి తార్చి కూతురి సంపాదనకు ఎగబడ్డాడనే సూటిపోటి మాటలు భరించలేక రేణు నాన్న ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. విలవిలలాడిపోయాను. ఏం చేయాలో తోచలేదు. ఇంటికి వెళ్లి ఓదార్చితే సమస్య జటిలమౌతుందనిపించింది.

లిల్లీ వాళ్లమ్మను పంపాలనిపించింది. మొదటిసారిగా జానకికి విషయమంతా చెప్పేశాను. "నీలో పట్టుదలే వుందనుకున్నాను కానీ, నీవు మరీ ఇంత మొండి మూర్ఖుడివి అనుకోలేదు" అంటూ జాడించింది. నా అహమే ఇంత జరగడానికి కారణం అని తిట్టింది. చేతులారా రెండు జీవితాల్ని నాశనం చేసేవాణ్ణి "ఇప్పటికైనా రేణుకకు జరిగిన అన్యాయం సరిదిద్దు" అంటూ "నీవే రేణుక దగ్గరికి వెళ్లిరా" అంది. జానకిని తన్నొక్కణ్ణే తప్పపట్టడం బాధ కలిగించింది.

నా లిల్లీకి ఈ విషయం చెప్పకుని ఊరట పొందాలనిపించింది. లిల్లీ మల్లెపూవులా నవ్వి "దీనికింత ఒర్రీ అవుతన్నావేంది బాబాయ్–అమ్మ చెప్పిందాంట్లో తప్పేముంది" అంది.

జానకి, లిల్లీ ఇద్దరూ నన్నే తప్ప పడుతున్నారు. అదే నన్ను కలిచివేస్తుంది. నిజంగా నేను తప్ప చేశాను. నేను క్రూరంగా ప్రవర్తించానా? వాళ్లే నా పట్ల నీచంగా ప్రవర్తించరా? నా అహం కోసం నేను రేణును దూరం చేసుకున్నానా? జరిగిందానికి రేణు తల్లిదండ్రుల, బంధుమిత్రుల బాధ్యత ఏమీ లేదా?

ఆరోజు ఆర్డీవోను అయ్యాను కనుక అనునయిస్తున్నాను. అదే టీచరుగా వుంటే ఇలాగే స్పందిస్తారా? ఏమో! నాకు విశ్వాసం లేదు.

ఒటి నిజం–నేను రేణును ప్రేమించింది నిజం. నా జీవితంలో ప్రేమంటే తెల్సుకుని హృదయం విప్పారిన క్షణాలు రేణు సన్నిధిలోనే.

రేణు ఊరికి బయల్దేరాను. ఆ యింటికి చేరేసరికి పెద్దకర్మ ఏర్పాట్లు చూస్తున్న రేణు నన్ను పట్టుకుని భోరున ఏడ్చేసింది. నాకూ దుఃఖం ఆగలేదు.